వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 164
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
మార్చి 26, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



## వేములవాడ రాజన్నను దర్శించుకున్న గడ్డం కేశవమూర్తి కుటుంబం

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, సతీమణి సంధ్యారాణి, కుమారుడు సాహిత్, కుమార్తె ఉషశ్రీ, మనుమడు శ్రీదీప్ ఆర్యన్ బుధవారం సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

– వరంగల్ వాయిస్, హనుమకొండ




8లో..

## శాటిలైట్ క్యాంపస్‌లు.. మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలి

- పార్లమెంట్ లో డాక్టర్ కడియం కావ్య



2లో..

## నగర ప్రజలకు ఊరట

- ఆస్తి పన్ను వడ్డీ బకాయిల్లో 90 శాతం రాయితీ
- శాసన సభలో నాయిని ప్రస్తావనకు ప్రభుత్వ స్పందన



8లో..

## పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలి

- కలెక్టర్ పి.ప్రావీణ్య
- పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో స్వయం ప్రతిపత్తి




2లో..

## ఘనంగా కొండా సుస్మిత పటేల్ జన్మదిన వేడుకలు




వివరాలు 2లో..



- కలెక్టర్, కమిషనర్ పై హైకోర్టులో రిట్
- అయినా ఆగని ఆక్రమణలు
- ప్రైవేట్ భూమిలోనే రహదారి నిర్మాణం
- మూడేళ్లుగా న్యాయ పోరాటం
- ఆత్మహత్యే శరణ్యం అంటున్న న్యాయవాది సాయిని నరేందర్

హనుమకొండ మండలం వడ్డేపల్లి శివారులోని జవహర్ కాలనీలోని సర్వే నంబర్ 27 లో 2010 లో సాయిని నరసింహయ్య కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి కొనుగోలు చేసిన 2,310 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కొందరు కబ్జాకోరులు ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ న్యాయవాది, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ బల్దియాలో నిర్వహించిన గ్రీవెన్స్ లో 2022లోనే ఫిర్యాదు చేశారు. అప్పటినుంచి పలుమార్లు బల్దియాతో పాటు జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలోనూ ఫిర్యాదులు చేశారు. అయినా స్పందన రాకపోవడంతో మునిసిపల్ సెక్రటరీతోపాటు హనుమకొండ కలెక్టర్, గ్రేటర్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఆక్రమణదారులు పోగుల జయాకర్, పోగుల జాన్సన్, పోగుల జెర్హోన్, బిల్డర్లు చింతలపాణి వేణుగోపాల్ రెడ్డి, డి.జితేందర్ రెడ్డిలపై సాయిని నరేందర్ హై కోర్టులో రిట్ దాఖలు చేశారు. కోర్టులో కేసు ఉండగానే బల్దియా అధికారులు కొత్తగా రహదారి నిర్మాణం చేయడం వివాదాస్పదంగా మారింది. తన ఇంటి స్థలంలో రహదారి నిర్మించడంతో కంగుతిన్న సాయిని నరేందర్ ఇక తనకు ఆత్మహత్యే శరణ్యమని వాపోతున్నారు.

-వరంగల్ వాయిస్, హనుమకొండ

# నా భూమిని కాపాడండి!

- కలెక్టర్, కమిషనర్ పై హైకోర్టులో రిట్
- అయినా ఆగని ఆక్రమణలు
- ప్రైవేట్ భూమిలోనే రహదారి నిర్మాణం
- మూడేళ్లుగా న్యాయ పోరాటం
- ఆత్మహత్యే శరణ్యం అంటున్న న్యాయవాది సాయిని నరేందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ మండలం వడ్డేపల్లి శివారులోని జవహర్ కాలనీలోని సర్వే నంబర్ 27 లో 2010 లో సాయిని నరసింహాయ్య కుటుంబ సభ్యులు, స్నేహితులం కలిసి 2,310 చదరపు గజాల ఇంటి స్థలం కొనుగోలు చేసినట్లు న్యాయవాది, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ ప్రకటించారు. అప్పటి నుంచి అట్టి స్థలం మా స్వాధీనంలోనే ఉందన్నారు. ఈ భూమికి దక్షిణాన ఉన్న తాల్లపెల్లి నోవా (రిటైర్డ్ ఎంఆర్ఓ) తో గత 15 ఏండ్లుగా కోర్టులో కేసు నడిచి గత నెలలోనే తుది తీర్పు వచ్చింది. అయితే కోర్టు తీర్పు వచ్చేలోనే తమ భూమి మొత్తం భూ కబ్జాదారులచే అన్యాక్రాంతమైందని ఆరోపించారు. ఇట్టి కబ్జాపై వరంగల్ మహానగర సంస్థ కమిషనర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ కు 2022 నుంచి ఇప్పటి వరకు సాయిని నరసింహయ్య పలుమార్లు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

### 2023 లో రిట్..

అధికారులు స్పందించకపోవడంతో భూ కబ్జాకోరుల నుంచి తమ భూమిని రక్షించుకునేందుకు 2023 లో హై కోర్టును ఆశ్రయించామని సాయిని నరేందర్, నరసింహయ్య వెల్లడించారు. మునిసిపల్ సెక్రటరీతోపాటు హనుమకొండ కలెక్టర్, గ్రేటర్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఆక్రమణదారులు పోగుల జయాకర్, పోగుల జాన్సన్, పోగుల జెర్షోన్, బిల్డర్లు చింతలపాణి వేణుగోపాల్ రెడ్డి, డి.జితేందర్ రెడ్డిలపై రిట్ వేసినట్లు పేర్కొన్నారు. అయితే హై కోర్టు రిట్ పిటిషన్ కు భూ కబ్జాకోరులు వేణుగోపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి లు కౌంటర్ కూడా దాఖలు చేశారన్నారు. నేటికీ అట్టి రిట్ పిటిషన్ తెలంగాణ హై కోర్టులో పెండింగ్ లోనే ఉంది. అయితే కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగానే బల్దియా అధికారులు తమకు చెందిన ప్రైవేట్ భూమిలో రహదారి నిర్మించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది బల్దియా అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోందన్నారు.

### ఆన్ లైన్ లో అనుమతులు..

కబ్జాపై ఫిర్యాదు చేసిన ప్రతిసారి కమిషనర్ సహా ఆయా విభాగాల అధికారులు బదీపై కొత్తగా వచ్చామని, మేము పరిశీలిస్తామంటూ సమస్యను దాటవేస్తూ వచ్చారని బాధితులు ఆరోపించారు. కమిషనర్లు, అధికారులు మారడంతో సమస్య జటిలంగా మారి కానీ పరిష్కారం మాత్రం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి భూమిలో అక్రమ నిర్మాణాలకోసం మొదట రెండు అనుమతులు ఇచ్చినప్పుడే వరంగల్ మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చినా ఫలితం లేదన్నారు. వినతి పత్రం ఇచ్చిన తర్వాత కూడా మరో ఏడు ఇంటి నిర్మాణ అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. బాధితులు అభ్యంతరం తెలియజేస్తున్నా ఇవేమీ పట్టించుకోకుండా ఇంటి నిర్మాణానికి అనుమతులు ఎలా ఇస్తారంటూ మున్సిపల్ అధికారులను ప్రశ్నించినా ఫలితం లేదన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే ఎవరికైనా ఇంటి నిర్మాణ అనుమతులు ఇస్తామంటూ మున్సిపల్ అధికారులు ప్రకటించడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు.

### రోడ్డు పనులైనా ఆపండి..

స్థలాన్ని కబ్జా చేసి కొంతమేరకు ఇళ్ల నిర్మాణం చేయడమే కాకుండా బాధితుల భూమిని రోడ్డు కింద చూపుతున్నారని, వారి భూమిలో రోడ్డు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, అట్టి రోడ్డు నిర్మాణ పనులైనా నిలిపివేయాలని మార్చి 10 న మున్సిపల్ కమిషనర్ కు పిర్యాదు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. బల్దియాలో ఫిర్యాదు చేసిన తర్వాత కూడా భూమిలో అక్రమంగా సీసీ రోడ్డు నిర్మాణం చేయడం వివాదాస్పదంగా మారింది.

### గోడను కూల్చిన కబ్జాదారులు..

వారి భూమిని రక్షించుకునేందుకు వేరే మార్గం లేక బాధితుల వారి భూమికి అడ్డంగా ప్రహరీ నిర్మించుకున్నారు. ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతున్న సేపు భూ కబ్జాదారుల గ్యాంగ్ ఎన్నో బెదిరింపులు చేశారని ఆరోపించారు. పోలీసులకు ఫిర్యాదు చేసి బెదిరించారన్నారు. మున్సిపల్ అధికారులచే బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. వారి భూమి రక్షణ కోసం పెట్టిన గోడను వరంగల్ మహానగర మున్సిపల్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు ఇవ్వకుండా బుధవారం ఉదయం కూల్చివేయడంపై బాధితులు మండిపడుతున్నారు.

### ఆత్మహత్యే శరణ్యం..

భూ కబ్జాకోరుల నుంచి, అవినీతి అధికారుల నుంచి మా భూమిని రక్షించుకునేందుకుఆత్మహత్యే శరణ్యంగా మారిందని బాధితులు పేర్కొన్నారు. మా భూమిని ఆక్రమించిన భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టి, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకొని మా భూమిని రక్షించుకునేందుకు ఆమరణ నిరాహార దీక్ష తప్ప వేరే మార్గం కనిపించడం లేదని సాయిని నరేందర్, నర్సింహయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ కన్నా ముందే హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన తన భూమిని రక్షించుకునేందుకే పడరాని పాట్లు పడాల్సి వస్తోందని ఆరోపించారు. భూమిని రక్షించుకునేందుకు వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని నరేందర్ హెచ్చరించారు. మా న్యాయ పోరాటానికి ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు, ప్రగతిశీలవాదులు, న్యాయవాదులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కొండా సుస్మిత పటేల్ జన్మదినం




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని కొత్తవాడ ఇందిరాగాంధీ స్తూపం వద్ద టీపీసీసీ చేనేత సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత ఆధ్వర్యంలో బుధవారం కొండా మురళీధర్ రావు–సురేఖ కుమార్తె కొండా సుస్మిత పటేల్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. స్వయం కృషి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించడంతో పాటు, వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వారందరి ఆశీర్వాదాలను కొండా సుస్మిత అందుకున్నారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు నేత మాట్లాడుతూ, కొండా దంపతుల రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుడిబోయిన మణి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రావు, 23వ డివిజన్ ప్రెసిడెంట్ దామెర రాజ్ కమల్, 12వ డివిజన్ ప్రెసిడెంట్ బాసాని కరుణాకర్ నేత, బొల్లు సతీష్, మిర్యాల దేవేందర్, కూరపాటి సంపత్, మండల శంకర్, జంపాల వేణు, దేవర రాము, ఆడెపు శ్రీనివాస్, బసవరాజ్ మల్లేశం, ఎలిగేటి శ్రీనివాస్, ఈగ శ్రీధర్, ఆడెపు రవి సహా కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### పటేల్ కాలనీ ఏర్పాటు..

యువ నాయకురాలు కొండా దంపతుల వారసురాలు కొండ సుస్మిత పటేల్ (చిట్టక్క) జన్మదిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో కొత్తగా కొండా పటేల్ కాలనీ బోర్డు ఏర్పాటు చేసిన అనంతరం భారీ కేక్ కట్ చేశారు. గోపాల్ నవీన్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, 28 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురిమిళ్ళ సంపత్, కాంగ్రెస్ నాయకులు కాసం పున్నం, రానా సింగ్, కత్తిరిశాల వేణుగోపాల్, భాషాపాక సదానందం, తోట వేణు, జారతి శ్రీనివాస్, నర్సింగరావు, జారతి వెంకట్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వడ్లకొండ ప్రవళిక, గూడ శారద పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు ఊరట

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ లాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో తొంభై శాతం రాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఇస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరగా ప్రభుత్వం స్పందించి వన్ టైం సెటిల్మెంట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎమ్మెల్యే నాయిని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఇతర పట్టణ స్థానిక సంస్థలకు ఓటీఎస్ పథకానని విస్తరించాలని ప్రభుత్వానికి అభ్యర్థనలు వచ్చాయి. నాయిని అసెంబ్లీలో ప్రస్తావించిన తర్వాత అందరు శాసన సభ్యులు సమర్థించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని మరితగా సమీక్షించి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలకు ఓటీఎస్ సౌకర్యాన్ని ప్రభుత్వం విస్తరించాలని నిర్ణయించిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసిందన్నారు. దీంతో నగర ప్రజలకు ఊరట లభించిందన్నారు.

# భద్రకాళి ఆదాయం రూ.15 లక్షలు



- ఆలయ ప్రాంగణంలో హుండీల లెక్కింపు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీలను బుధవారం ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. హుండీల ద్వారా రూ.14,97,412 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆదాయాన్ని యూనియన్ బ్యాంక్, కేఎంసీ బ్రాంచిలో జమచేశామన్నారు. విదేశీ కరెన్సీ 14 యూఎస్ఏ డాలర్లు, 10 ఇంగ్లండ్ పౌండ్స్, ఐదు యూఏఈ దిరమ్స్, 10 యూరోలు లభించినట్లు పేర్కొన్నారు. హుండీలో లభించిన మిశ్రమ బంగారం, వెండిని తిరిగి హుండీలో వేసినట్లు తెలిపారు. ఈ హుండీ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా దేవాదాయ శాఖ పరిశీలకులు డి.అనిల్ కుమార్, దేవాలయ ఈఓ, ఏసీ శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు 130 మంది, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చరిత్రకు నిలయమైన వరంగల్ నగర మధ్యలో గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానంలో విశ్వ వసు నామ సంవత్సర చైత్ర మాస శుద్ధ శుక్ల నవమి తిథి నుంచి శ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. బుధవారం తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి మరియు ఆలయ అర్చకులు వరయోగుల ప్రసాద్, వరయోగుల మురళీకృష్ణ, వరయోగుల సాయి మనోజ్, వరయోగుల లక్ష్మణస్వామి, మనిగంటి వరుణ్, అడ్వకేట్ ఓడపల్లి శ్యామ్ కృష్ణ సమక్షంలో శ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అనంతరం, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రికొండా సురేఖ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు, దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తదనంతరం, శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ అర్చకులు మంత్రి కొండా సురేఖను శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించి, మహా ఆశీర్వాదం అందజేశారు.

# కేఎంసీకి 74 మంది శరీర దానం హామీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** సమాజ హితాన్ని కోరుతూ ఉమ్మడి వరంగల్ ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు, యువత, మహిళలు, ఇతర వృత్తుల వారికి చెందిన 74 మంది, మరణానంతరం తమ పార్టీవ్ శరీరాలను వైద్య ప్రయోజనార్థం వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీకి దానం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు, తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగీకార పత్రాలు (WILL Forms) సేకరించి, వాటిని కాకతీయ మెడికల్ కాలేజీకి అందజేశారు.కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, ఈ దాతలకు "బాడీ డొనేషన్ విల్ సర్టిఫికేట్స్" అందజేశారు. ఈ పార్థివ దేహాలు ఎంబీబీఎస్ విద్యార్థులకు వైద్య బోధనకు, శాస్త్ర పరిశోధనలకు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. "ఒక పార్థివ దేహం వందల మంది వైద్య విద్యార్థులకు అనాటమీ (శరీర నిర్మాణ శాస్త్రం) నేర్పుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనటమీ ప్రొఫెసర్ డాక్టర్ శేషికాంత్, సిబ్బంది ప్రేమ్ కుమార్, యాదగిరి పాల్గొన్నారు. అలాగే, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, సహాయక ఉపాధ్యక్షురాలు పద్మ, వరంగల్-హనుమకొండ అధ్యక్షులు కె. మల్లారెడ్డి, పి. వేణు, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని, దాతల సంకల్పాన్ని ప్రశంసించారు.

# ఏఎంసీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందంకు సన్మానం



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందంను బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జమ్మికుంట మండల నూరు భాషా సంఘం మండల అధ్యక్షుడు మొహమ్మద్ అలీ భాయ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నూర్ భాషా సంఘ నాయకులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 31న జరిగే తమ రంజాన్ పండుగ రోజున స్థానిక పాత వ్యవసాయ మార్కెట్లో నమాజ్ చేసుకొనుటకు పర్మిషన్ కోసం వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన ఆయన స్థానిక చైర్మన్ స్వప్న సదానందం పర్మిషన్ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘం నాయకులు ఎండీ అబ్బాస్, రఫీ, మహమ్మద్, ముజ్జు రఫీ, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ హౌస్, సైన్స్ ఫెయిర్



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** స్థానిక 66వ డివిజన్ నేతాజీ శిశు మందిర్ పాఠశాలలో కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్, సైన్స్ ఫెయిర్, గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ఎంఈఓ ఈ.రాజిరెడ్డి హాజరై, సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల సృజనాత్మకతను వెలికితీయడంలో ఎంతో సహాయపడతాయని, పాఠశాల యాజమాన్యం తీసుకున్న ఈ మంచి చర్య అభినందనీయమని ప్రశంసించారు. మాజీ ఎంపీటీసీ పావుశెట్టి శ్రీధర్, పిట్టల కుమారస్వామి, మేకల హరిశంకర్, మట్టెడ సుమన్, పెద్దమ్మ శ్రీనివాస్, శీలం భిక్షపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణా ఆపేయడంతో ఉపాధి కోల్పోయిన కుటుంబాలు

## ● ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ నేత కుందూరు మహేదర్ రెడ్డి డిమాండ్

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట:** వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇసుక రవాణా నిలిపివేయడంతో అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా కష్టాల్లో పడినట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన విధంగా సహాయం అందించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో యువత, కుటుంబాలు ఇసుక రవాణా ఉపాధిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, ట్రాక్టర్ డ్రైవర్లుగా పని చేస్తూ, తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. కొంతమంది ఫైనాన్స్ తీసుకుని ట్రాక్టర్లను కొనుగోలు చేసి తమ ఉపాధిని కొనసాగించారని, ఇప్పుడు ఇసుక రవాణా నిలిపివేయడంతో వారు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫైనాన్స్ చెల్లించలేక, అప్పులు తీర్చలేక, వారాంతపు చిట్టీలను కట్టలేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కొంతమంది నిరాశలో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ ట్రాక్టర్ డ్రైవర్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని మహేందర్ రెడ్డి తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఉపాధి కోల్పోయిన ట్రాక్టర్ డ్రైవర్లకు తగిన ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆయన కోరారు.



# భీంపల్లిలో బహుజనుల బడిబాట



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** బహుజనుల బడిబాట కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను బీఎస్పీ నాయకులు పల్లె ప్రశాంత్ సందర్శించారు. బీంపల్లి గ్రామంలో ముందుగా బడిబాట కార్యక్రమాన్ని అమలు చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాల్సిన అవసరాన్ని గుర్తించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం అందరి బాధ్యత అని, అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు కూడా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి తమపై ఆధారపడి ఉందని తెలియజేసి, క్రమశిక్షణతో చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రేరేపించాము. ఈ కార్యక్రమంలో పోరండ్ల తిరుపతి, బీఎస్పీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# బీమా చెక్కు అందజేత



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బిజిగిరి షరీఫ్, జమ్మికుంట శాఖలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో, ప్రమాదవశాత్తు మరణించిన ఖాతాదారు ముడుతనపెల్లి రాజు తండ్రి మల్లయ్య కుటుంబానికి రూ.1 లక్ష చెక్కును అందజేశారు. గాయత్రి బ్యాంకులో గల "గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా" ద్వారా అందించిన ప్రమాద బీమా సౌకర్యం మేరకు, మృతుడి తల్లి ముడుతనపెల్లి సుశీలకు రూ.1 లక్ష విలువైన చెక్కును జమ్మికుంట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం, బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్, సీనియర్ ఆఫీసర్ పొల్లు ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీమతి పుల్లూరి స్వప్న-సదానందం మాట్లాడుతూ, "గాయత్రి బ్యాంకు వినియోగదారులకు కనీస డిపాజిట్‌తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం అందించడంతో పాటు, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ప్రమాద బీమా ద్వారా ఆర్థిక భద్రత కల్పిస్తోంది," అని తెలిపారు. అలాగే, 24 గంటల ATM సేవల ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీర్చడం జరుగుతోందని పేర్కొన్నారు. బ్రాంచ్ మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ మైక్రో ఏటీఎం, ఏఈపీఎస్ సేవల ద్వారా వినియోగదారులు సులభంగా లావాదేవీలు నిర్వహించుకోవచ్చని తెలిపారు.

# ఒకే దేశం.. ఒకే ఎన్నిక కార్యశాల



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్ సమావేశం మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు అధ్యక్షతన కన్వీనర్ బనగాని రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నికకు ప్రధాని మోడీ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరిని జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి బీజేపీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో రజనీకాంత్ నవీన్ వెంకటేష్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జాన్నె మొగిలి, దుప్పటి భద్రయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిప్, నాయకులు సోమా దామోదర్, మంద మహేష్, పున్నం చందర్, మిట్ట కుమార్, రాజశేఖర్, నరేందర్, సాయి పటేల్, ప్రవీణ్,హరిలాల్, రాజన్న, మల్లన్న, సంపత్, రామదాసు, రాకేష్ రెడ్డి,నరేష్, సమ్మయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు కుమార్తె కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు కొండా సుష్మిత పటేల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. బుధవారం 42వ డివిజన్ రంగశాయిపేటలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆధ్వర్యంలో కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గుండు చందన పూర్ణచందర్ కేకును కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వరంగల్ పోచమ్మ మైదాన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ, మహా అన్నదాన కార్యక్రమాలలో 42 డివిజన్ కు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాలలో తూర్పు సోషల్ మీడియా ఇంచార్జి సోమలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోలుగొడ్డు అనిల్, జినుక రమేష్, కర్ర కుమార్, విలాసాగరం శ్రీనివాస్, ఎండి బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, పూసల కిరణ్, మజ్జిగ తిరుమల్, బండ్ల ప్రవీణ్, శంకేసి అనిల్, వడ్డే శిరీష్, ఆవునూరి కుమార్, పోశాల మల్లికార్జున్, బత్తిని వీరభద్రయ్య, వనం వేణు, పాల రంజిత్, విలాసాగరం కృష్ణ, కంచ మల్లయ్య, బోల్లికొండ విజయలక్ష్మి, సోమ అనిల్, దార బోయిన నగేష్, కేడల శేఖర్, శివ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల నవీన్ రాజు ఆధ్వర్యంలో..

యువ నాయకురాలు, కొండా దంపతుల రాజకీయ వారసురాలు కొండా సుస్మితా పటేల్ (చిట్టక్క) జన్మదినాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజు ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, 28వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురిమిళ్ళ సంపత్, కాంగ్రెస్ నాయకులు కాసం పున్నం, రానా సింగ్, కత్తిరిశాల వేణుగోపాల్, భాషాపాక సదానందం, తోట వేణు, జారతి శ్రీనివాస్, నర్సింగరావు, జారతి వెంకట్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వడ్లకొండ ప్రవళిక, గూడ శారద పాల్గొన్నారు.



# చెరువు పూడికతీత పనుల పరిశీలన



**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండల ఎంపీడీవో కల్పన బుధవారం ఒగ్లాపూర్ గ్రామంలో చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, కూలీ రేటు, పని వేళలు గురించి అవగాహన కల్పించారు. ఆమె ప్రతి గ్రామంలో రేపటి నుండి కనీసం 100 మంది కూలీలు హాజరయ్యేలా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, గ్రామంలోని 50 కుటుంబాలకు 100 రోజుల ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. అనంతరం, ఒగ్లాపూర్ గ్రామంలో మంజూరైన దుబాసి రాధాకృష్ణ పౌల్ట్రీ షెడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామ నర్సరీను సందర్శించి, అవసరమైన మొక్కలను పెంచి వర్షాకాలంలో గ్రామస్తులకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఏపీవో శారదతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ



**వరంగల్ వాయిస్, శాయంపేట:** మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు బుధవారం నిర్వహించబడ్డాయి. ఈ సమావేశంలో శాయంపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి పాల్గొని గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా సవాసి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పైండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గాదాసరి రవి, కోశాధికారిగా పైండ్ల ఐలయ్య, కార్యదర్శిగా వేములపల్లి కుమారస్వామి ఎన్నికయ్యారు. యూత్ అధ్యక్షుడిగా గాకోగిల రవి కిరణ్, ఉపాధ్యక్షులుగా పైండ్ల భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా నాగెల్లి సురేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మెతుకు తిరుపతి రెడ్డి, గంగుల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. గ్రామ, మండల స్థాయిలో మరిన్ని కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, గోవిందాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసి శ్రావణ్ కుమార్, కొప్పుల గ్రామశాఖ అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర్లు, మైలారం గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఇతర ముఖ్య నాయకులు గడిపె విజయ్, దైనంపల్లి కరుణ్ బాబు, సావుల్ల కిష్టయ్య, కోగిల తిరుపతి, కోగిల రవి, అమ్మ అశోక్, పైండ్ల శంకర్, అమ్మ రవి, చిట్టి రమేష్, పైండ్ల రాజయ్య, కుక్కల గణేష్, చింతల శ్రీనివాస్, కోగిల రాజేష్, చెక్క రఘుపతి, చెక్క చేరాలు, ముల్కనూరి చంద్రమొగిలి, మంద రాజు, కుక్కల సదయ్య, ముజిగిరి వేణు, ముజిగిరి రాజు తదితరులు పాల్గొని పార్టీ విజయానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

# గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా రామ్ చరణ్ యువత జిల్లా అధ్యక్షుడు బోక్క నిరంజన్, వరంగల్ టౌన్ అధ్యక్షులు కస్కుర్తి శివ ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు కరాటే ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న హాజరయ్యారు. సాయిధరమ్ తేజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాంపల్లి రవీందర్, తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి పుల్ల రమేష్, వరంగల్ జిల్లా చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి బుద్ధ తిరుమలేష్, వరంగల్ జిల్లా చిరంజీవి యువత కార్యదర్శి బైరి శ్రీనివాస్ గౌడ్, చిరంజీవి యువత వరంగల్ జిల్లా కార్యదర్శి చెట్టుపల్లి పవన్, వరుణ్ తేజ్ జిల్లా అధ్యక్షులు కట్కూరు వంశీ, కాజీపేట రామ్ చరణ్ యువత టౌన్ అధ్యక్షులు సందీప్, తొర్రూరు రామ్ చరణ్ యువత టౌన్ అధ్యక్షులు శంకర్



ప్రసాద్, టౌన్ అడ్వైజర్ శైలజ, వారి మిత్రబృందం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి విచ్చేసి పెద్ద మొత్తంలో రక్తదాన చేశారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన కిరణ్, మోహన్ రాజు, తమ్మిశెట్టి సాయి గణేష్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ గజ్జల రాజేష్, రామ్ చరణ్ యువత రాజ్ తరుణ్, నిఖిల్, సికిందర్, రాజు, రమేష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తనిఖీలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాజీపేట మండలం కడిపికొండ పరిధిలో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలోని వసతులను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా స్టోర్ రూమ్ లో భద్రపరిచిన బియ్యం సంచులు, వంట నూనెలు, ఆహార పదార్థాలను పరిశీలించారు. గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం , ఇతర ఆహార పదార్థాలను విద్యార్థులకు అందిస్తున్నారా అని అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం, వసతి సదుపాయాలు ఉండాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యాయులకు సూచించారు.

# పశు వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని పశువుల ఆసుపత్రిలో వికాస తరంగణి హనుమకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో గోపూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగణి ఉపాధ్యక్షులు రిటైర్డ్ పశుసంవర్తన శాఖ జాయింట్ డైరెక్టర్ చాడ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ వికాస తరంగిణి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ అధికారుల సహకారంతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందిస్తామని వీటిని రైతులు చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పశువుల శుభ్రంగా 60 పశువులకు వైద్యం అందించబడింది. అలాగే ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.విజయ భాస్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి హనుమకొండ జిల్లా, డాక్టర్ పి.శ్రీనివాస్ సహాయ సంచాలకులు, సీహెచ్ వెంకటేష్, కమిషనర్, డాక్టర్ బి.వినయ్, డాక్టర్ శ్రీరామ్, పశువైద్యాధికారులు, పెద్ది ఆంజనేయులు ఎంపీడీవో, రవీందర్ నాథ్, కల్పన, రాంబాయి, లాల్ సింగ్, రమేష్, కుమార్, పశు వైద్య సిబ్బంది కుమారస్వామి, కిషోర్, కోటి, రవి పశువుల మందుల షాపుల యజమాన్యం సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు దయాకర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# యువతకు సర్టిఫికెట్స్ సకాలంలో అందించండి



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి కావలసిన కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్స్ సకాలంలో అందించాలని యువజన కాంగ్రెస్ నడికూడ మండల అధ్యక్షుడు అప్పం కుమార స్వామి కోరారు. బుధవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడికూడ మండల తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా చేయూతనిస్తోందన్నారు. అందుకు కావలసిన సర్టిఫికెట్స్ కోసం యువత, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎలాంటి జాప్యం లేకుండా ఒకటి, రెండు రోజుల్లో అందించి యువతకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దొగ్గేల వినయ్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన రాధికా రాణి




**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయ నూతన మెంబర్ ఇంచార్జిగా, లైబ్రరీ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ బి. రాధిక రాణిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ రాధిక రాణి బుధవారం ప్రస్తుత మెంబర్ ఇంచార్జ్ ఆచార్య సి. జే. శ్రీలత నుంచి బాధ్యతలు స్వీకరించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

# సాహిత్య, పల్లా మౌనికలకు వీసీ అభినందనలు



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ లైబ్రరీ సైన్సు విభాగ విద్యార్థిని లు ఇద్దరు కునుముల్ల సాహిత్య, పల్లా మౌనిక ఇటీవల యూజీసీ నిర్వహించిన నేషనల్ ఎలేజిబిలిటి టెస్ట్ లో విజయం సాదించినట్టు, వారిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అబినందించినట్లు విభాగ అధిపతి డాక్టర్ రాధిక రాణి ఒక ప్రకటనలో తెలిపారు.



# ఆలయ అభివృద్ధికి విరాళం



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కొరకు గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్ నిర్వాహకులు రామాలయాన్ని మరింత అభివృద్ధి చేయుటకు రూ.11,116లను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు అందజేశారు. అదే విధంగా నారాయణ హైస్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో ర్యాంకు సాధించాలని సీతారాముల స్వామివారి ని కోరుకుంటూ ప్రతి సంవత్సరం ఆలయ అభివృద్ధికి మా వంతు సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ లో పలువురికి జరిమాన

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఏసీపీ టి.సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 18 మందిని మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట బుధవారం హాజరు పరిచారు. ఈ సందర్భంగా కొముల అజయ్‌కు రెండు రోజుల పాటు సామాజిక సేవ శిక్ష విధించి, వెటర్నరీ హాస్పిటల్ ఎంజీఎం వద్దకు పంపించారు. మిగతా 17 మంది వ్యక్తులకు మొత్తం రూ.23,300 జరిమానా విధించారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 3 మందిని కోర్టులో హాజరు పరచగా, వారికి రూ.4,500 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె. రామకృష్ణ తెలిపారు.

# ఒకే దేశం.. ఒకే ఎన్నికతో దేశ ప్రజలకు మేలు

◆ బీజేపీ నేత చదువు రామచంద్రారెడ్డి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమంపై మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో బుధవారం బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు నరహరశెట్టి రామకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చదువు రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నికతో లోకసభ, రాష్ట్ర అసెంబ్లీ స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం ఎన్నికల చక్రాలను సరళీకృతం చేయడం, మరోవైపు ఖర్చును తగ్గించడం జరుగుతుందన్నారు. పరిపాలన సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యాలు, బీజేపీ దీన్ని 1984లోనే మేనిఫెస్టోలో పెట్టిందని, ఈ విషయం గతంలో మెజార్టీ లేకపోవడం వల్ల ఇతర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ముందుకు వెళ్లలేక పోయిందని పేర్కొన్నారు. మళ్లీ 2019-2024 మేనిఫెస్టోలో పెట్టి బీజేపీ తన నిబద్ధతను చాటి చెప్పిందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా భారీగా ఎన్నికల ఖర్చు తగ్గుతుందని, పరిపాలనలో స్థిరత్వం ఏర్పడి ప్రభుత్వం నిర్వహించే ఎలాంటి పాలసీలకైనా అంతరాయం ఉండదని, సమైక్య సమన్వయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను సమన్వయించుకోబడుతుందని ప్రతి ఓటరు ఎన్నికలలో పాల్గొనే విధంగా ప్రజాస్వామ్యం మెరుగుపడుతుందన్నారు. ఆర్థిక వృద్ధి చెంది స్థిరమైన పాలన పెట్టుబడులను ఆకర్షిస్తుందని ఒకే దేశం ఒకే ఎన్నిక మనదేశంలోనే కాకుండా ప్రపంచంలో ఇతర దేశాలలో కూడా ఈ విధమైన ఎన్నికల నిర్వహించుకుంటారని తెలిపారు. ఉదాహరణకు స్వీడన్, దక్షిణాఫ్రికా ఇతర అభివృద్ధి చెందిన దేశాలలో కూడా ఒకే సమయంలో ఎన్నికల నిర్వహించుకుంటున్నారు. ఈ ఎన్నికలు నిర్వహించుకోవడం వల్ల 4.5 లక్షల కోట్ల రూపాయలు పొదుపు జరుగుతుందని ఇలా పొదుపు జరగడం వల్ల దేశ ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువర్ మోర్చా జిల్లా కార్యదర్శి లేడి శివ, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, మండల ఉపాధ్యక్షుడు మోత్కూరు సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు కన్నెబోయిన రమేష్, బాసాని నవీన్, పున్నం సాంబయ్య, మునుకుంట్ల చంద్రమౌళి, వంగళ భాస్కర్ రెడ్డి, మూడేళ్ల పైడి, బత్తుల రాజేష్ సీనియర్ నాయకులు భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్, మూడేళ్ల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లకు దాన బస్తాల వితరణ



**వరంగల్ వాయిస్, గణపురం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలంలో కోటగుళ్లను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని దాన బస్తాలు గోమాతలకు వితరణ చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, ఘనపురం మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు వారి వెంట జిల్లా మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

# రేషన్ కార్డుల సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలి

## ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శుల వినతి



**వరంగల్ వాయిస్, దామెర :** రేషన్ కార్డుల సర్వే నుంచి పంచాయతీ కార్యదర్శులకు మినహాయింపు ఇవ్వాలని పంచాయతీ సెక్రెటరీలు కోరారు. ఈ మేరకు వారు బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండల ఎంపీడీవో కల్పనకు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు అందరూ వేసవి నేపథ్యంలో తాగు నీటిసరఫరా, ఎల్ఆర్ఎస్ సర్వే, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నులు 100 శాతం వసూలు, ఉపాధి హామీ పనులు చేపట్టడం, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో భాగంగా అందరూ ఇప్పటికే పని భారంతో విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. కొత్తగా సెక్రెటరీలకు రేషన్ కార్డుల సర్వే అప్పగించడం అదనపు భారం అవుతుందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డుల సర్వే నుంచి పంచాయతీ కార్యదర్శులకు మినహాయింపు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రంగాచారి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ శంకర్, పరకాల డివిజన్ అధ్యక్షుడు వేణు మాధవ్, కార్యదర్శులు సరళ, వేణుమాధవ్, కవిత పాల్గొన్నారు.

# ప్రోగ్రెస్ హైస్కూల్‌లో ముగిసిన క్రిసాలిస్ డే ఉత్సవాలు

## ఉత్సాహంగా పాల్గొన్న ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని రెడ్డి కాలనీలోని ప్రోగ్రెస్ హైస్కూల్ ప్రాంగణంలో ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరిగిన క్రిసాలిస్ డే ఉత్సవాలు బుధవారం అట్టహాసంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రతి విద్యార్థి ప్రత్యేకంగా పాల్గొనడం గమనార్హం. విద్యార్థులు పాఠశాలలో అనుసరిస్తున్న క్రిసాలిస్ కరికులమ్ ఆధారంగా వైవిధ్యభరితమైన ప్రదర్శనలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, మిమిక్రీ, కథా కథనాలు, గేయాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

### అధునాతన సాంకేతికతతో "జినీ ఆపరేటస్" ప్రదర్శన..

క్రిసాలిస్ వేడుకల్లో "జినీ" అనే టెక్నికల్ ఆపరేటస్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పరికరం 3డి చిత్రాలను క్లాస్‌రూమ్ మధ్యలో ప్రత్యక్షంగా చూపించే సామర్థ్యం కలిగి ఉందని, ఇది విద్యార్థులకు అధ్యయన అనుభవాన్ని మరింత సమగ్రంగా అందించేందుకు ఉపయోగపడుతుందని, ప్రస్తుత విద్యా సంవత్సరం నాటికి ఆరు ఆపరేటర్స్ అందుబాటులో ఉండగా, వచ్చే ఏడాదికి మరో నాలుగు ఆర్డర్ చేశామని యాజమాన్యం తెలిపారు. సుమారు రూ. 1 లక్ష విలువ చేసే ఈ పరికరం ఆధునిక విద్యా ప్రమాణాలకు తగ్గట్టుగా రూపొందించబడింది. మూడు రోజులుగా ఆద్యాంతం సాగిన ఈ కార్యక్రమాలలో కేవలం పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలలోని అంశాలలోని కంటెంట్ ని పాటలుగా క్రోడీకరించి నృత్యాలు చేయించడం విశేషంగా ఆకట్టుకుంది.

### అంతర్జాతీయ స్థాయి కరికులమ్ తో..

అంతర్జాతీయ స్థాయి "క్రిసాలిస్" కరికులంతో ప్రోగ్రెస్ హైస్కూల్ ప్రసిద్ధి చెందిందని పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఖర్చుకు భయపడకుండా ప్రోగ్రెస్ హైస్కూల్‌లో దీన్ని అమలు చేయడం ద్వారా మధ్య తరగతి కుటుంబాలకు కూడా అత్యుత్తమ విద్య అందించే అవకాశం కల్పించారని, 33 సంవత్సరాలుగా అనేక ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నామని, విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే అన్ని అవకాశాలను కల్పించేందుకు మా శక్తి మేరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మల్లాడి ఆశీష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ముదిరి నాగరాజు, ప్రైమరీ ఇంచార్జి మేడం ప్రశాంతి, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

# ఆ అందానికి ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే..!



యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ నటి తన అందంతో ఎంతో మంది మదిని దోచింది. పెళ్లిసందడి  సినిమాతో తెలుగు వెండితెరపైకి అడుగు పెట్టి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. అంతే కాకుండా మొదటి సినిమాతోనే మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది ఈ నటి. ఈ మూవీ తర్వాత శ్రీలీలకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా రవితేజ ధమాక సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఇక ఈ సినిమా తర్వాత శ్రీలీల గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ టాఆర్డినరీ  బ్యాన్ ఇలా వరస సినిమాలు చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. వరసగా ఆఫర్స్ వచ్చినా అవి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఒక్కసారిగా శ్రీలీల క్రేజ్ తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా అంతగా లేకపోవడంతో ఈ అమ్మడు కాస్త సైలెంట్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో కిసక్కీ అంటూ తన డ్యాన్స్ గ్లామర్‌తో తెలుగు అభిమానులను పలకరించిన శ్రీలీల మరోసారి రాబిన్ హుడ్ మూవీ ద్వారా థియేటర్లో సందడి చేయడానికి రెడీ అయిపోయింది. అయితే తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రీలీల స్కైబ్లూ కలర్ చీరలో కనిపించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ శారీలో ఈ ముద్దుగుమ్మ అందాలను చూస్తే ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో ఆకట్టుకుంది కిసక్కీ బ్యూటీ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్ నీలిరంగు చీరలో చందమామలా చాలా అందంగా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## జపాన్‌లో దేవర సెలబ్రేషన్స్‌లో ఎన్టీఆర్ సందడి

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ మూవీ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా దాదాపు రూ.500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఇదే సినిమాను జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఎన్టీఆర్ గత చిత్రాలకు జపాన్‌లో మంచి క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే అక్కడ విడుదలైన బాద్‌షాతో పాటు ఆర్ఆర్ఆర్ చిత్రాలు మంచి కలెక్షన్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే దేవర సినిమాను జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా జపాన్‌కి వెళ్లిన ఎన్టీఆర్ దర్శకుడు కొరటాల శివ.. జపాన్ అభిమానులను కలవడంతో పాటు అక్కడి స్థానిక మీడియాలలో దేవర ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. అయితే జపాన్ ప్రజల ప్రేమకు ఫిదా అయిన తారక్ తాజాగా వారితో ఉన్న ఒక వీడియోను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. మీ ప్రేమతో నా మనసు నిండిపోయింది. జపనీస్ ప్రేక్షకులు మార్చి 28 నుండి సినిమా హాళ్లలో "దేవర"ని అనుభవించడానికి నేను వేచి ఉండలేను అంటూ రాసుకోచ్చాడు.



## ఒక్క ఏడాదిలోనే.. ముగ్గురితో

మాస్ మాహారాజా రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. తెలుగులో చేసిన ఒక్క సినిమా నిరాశపరిచింది కానీ... ఈ అమ్మడు స్పీడ్ మాత్రం మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కు నెట్టేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది ఈ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే యాక్టింగ్, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసిన ఈ వయ్యారి.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ సరసన కాంత సినిమాలో నటిస్తుంది. అలాగే విజయ్ దేవరకొండ జోడిగా కింగ్ డమ్ మూవీ చేస్తుంది. ఇవే కాకుండా తెలుగులో మరిన్ని ఆఫర్స్ కొట్టేసింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో కలిసి కొత్త ప్రాజెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ ఏడాదిలోనే ఏకంగా మూడు సినిమాలో అడియన్స్ ముందుకు రానుంది ఈ వ్యయారి. కింగ్ డమ్ సినిమాలో మేలో రిలీజ్ కానుంది. రామ్ పోతినేనితో చేస్తోన్న సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే నటిస్తోన్న కాంత మూవీ ఈ ఏడాది చివర్లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే మూడు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనుంది.



## మురుగదాస్‌ను ఎత్తుకున్న సల్మాన్, అమీర్‌ఖాన్




ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాప్ సెలబ్రిటీల్లో ముందు వరుసలో ఉంటారు బాలీవుడ్ స్టార్ యాక్టర్లు అమీర్ ఖాన్, సల్మాన్‌ఖాన్, కోలీవుడ్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్. ఈ ముగ్గురూ ప్రస్తుతం తమ తమ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు.  కాగా ఓ వైపు అమీర్‌ఖాన్ మరోవైపు సల్మాన్ ఖాన్ ఏఆర్ మురుగదాస్‌ను ఎ త్తుకొని చిరునవ్వులు చిందిస్తున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సల్మాన్‌ఖాన్– మురుగదాస్ కాంబోలో వస్తోన్న సికిందర్. ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా మార్చి 30న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సికిందర్ ప్రమోషన్స్‌లో భాగంగా ముగ్గురూ ఇలా సందడి చేశారు. ఇప్పుడీ ఫొటో నెట్టింట ట్రెండిరగ్ అవుతోంది. తమ అభిమాన నటీనటులు, దర్శకుడిని ఒకే ఫ్రేమ్‌లో చూసిన ఫాలోవర్లు ఆనందంలో మునిగితేలుతున్నారు. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ మరో కీ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్.

## మోహన్‌లాల్‌పై ముస్లింలు ఆగ్రహం..

ఇద్దరు దక్షిణాది సూపర్‌స్టార్లే. చాలామంది వాళ్లిద్దరు ఇండస్ట్రీలో ప్రత్యర్ధులని పొరపడుతారు.. కాని ఇద్దరు ఆప్తమిత్రులు  మమ్ముటి , మోహన్‌లాల్ ఫ్రెండ్‌షిప్ విషయంలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న మమ్ముట్టి తొందరగా కోలుకోవాలని శబరిమల అయ్యప్ప ఆలయంలో మోహన్‌లాల్ పూజలు చేయడంపై వివాదం రాజుకుంది. శబరిమలలో మోహన్‌లాల్ పూజలు చేసిన వీడియో సామాజిక మాద్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆయనపై ముస్లిం సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మమ్ముటి ముస్లిం.. ఆయన అసలు పేరు మహ్మద్ కుట్టి.. అలాంటప్పుడు ఆయన వేగంగా కోలుకోవాలని అల్లానే ప్రార్థించాలి .. కాని అయ్యప్పస్వామిని ఎలా మోహన్‌లాల్ వేడుకుంటారని కొన్ని ముస్లిం సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. శబరిమలలో మోహన్‌లాల్ ఆయన కోసం ప్రత్యేక పూజలు చేయడాన్ని తప్పుపడుతున్నాయి. వాస్తవానికి చాలామంది అభిమానులు మోహన్‌లాల్ తీరును ప్రశంసించారు. కాని కొంతమంది ఇస్లామిక్ పద్ధతులను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే తనపై విమర్శలు చేస్తున్న వాళ్ల తీరుపై మండిపడ్డారు మోహన్‌లాల్. మమ్ముట్టి తనకు ఆప్తమిత్రుడని , అలాంటప్పుడు ఆయన ఆరోగ్యం కోసం పూజలు చేస్తే ఎలా తప్పు అవుతుందని ప్రశ్నించారు. మమ్ముట్టి అనారోగ్యం నుంచి వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు.. మమ్ముట్టి ఆరోగ్యంపై గత కొంతకాలంగా సంచలన వార్తలు వెలుగు లోకి వస్తున్నాయి.



వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

బుధవారం, మార్చి 26, 2025



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- **టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి**
- **వరంగల్ ప్రెస్ క్లబ్ లో లాంఛనంగా సభ్యత్వ నమోదు**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఐజేయూ సీనియర్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టీయుడబ్ల్యూజే మాత్రమే అన్నారు. ఆరు దశాబ్దాల యూనియన్ చరిత్రలో అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ కు మరే యూనియన్ సాటి రాదని గుర్తుచేసిన ఆయన దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందన్నారు. వారి విశ్వాసానికి అనుగుణంగా జర్నలిస్టు బాధ్యులుగా పనిచేస్తామన్నారు. త్వరితగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పెండెం వేణు మాధవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల బుచ్చి రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, వరప్రసాద్, ఎంఏ నయీం, గన్ను సంతోష్, పులికంటి రాజేందర్, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, ఖాదర్ పాషా, ఎం.రాజేంద్ర ప్రసాద్, రాంమోహన్, బి.శ్రీహరి రాజు, కిరణ్ రెడ్డి, దామోదర్, ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

# శాటిలైట్ క్యాంపస్‌లు.. మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలి

- **పార్లమెంట్ లో డాక్టర్ కడియం కావ్య**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** సహకార రంగంలో సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చని ఇందులో నైపుణ్యం కోసం విశ్వవిద్యాలయాల స్థాయి సంస్థలను నెలకొల్పడం హర్షనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లుపై బుధవారం ఎంపీ కడియం కావ్య పార్లమెంట్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా శాటిలైట్ క్యాంపస్ లను ప్రోత్సహించాలని సూచించారు. లోక్‌సభలో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు ఆశాకిరణాలతోపాటు అనిశ్చితిని కూడా తెస్తోందని, వరంగల్ రైతులు, సహకార కార్మికుల సంక్షేమం కోసం దీనిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని ఆమె అన్నారు. గుజరాత్‌లోని ఆనంద్‌లో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు సహకార రంగంలో శిక్షణ, పరిశోధనకు ఊతమిస్తుందని, అయితే వరంగల్ రైతులకు ఇది అందుబాటులో ఉంటుందా అని ఎంపీ ప్రశ్నించారు. ఇర్మాను విశ్వవిద్యాలయంగా మార్చడం సానుకూలమైనప్పటికీ, గ్రామీణ భారత అవసరాలకు ఇది ఎలా సరిపోతుందని ఎంపీ డా.కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో శాటిలైట్ క్యాంపస్‌లు, మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సహకార ఉద్యోగుల సామర్థ్యం కోసం ఐదు ఏళ్ల కార్యాచరణ ప్రణాళిక, 50 శాతం గ్రామీణ కార్మికులకు శిక్షణ, 10 ప్రాంతీయ కేంద్రాల ఏర్పాటు వంటి లక్ష్యాలను బిల్లులో చేర్చాలని కావ్య కోరారు. 'వరంగల్ కాకతీయ వారసత్వం సామూహిక పురోగతిని నేర్పింది.. ఈ బిల్లు చిన్న రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.. సమానత్వ దీపస్తంభంగా ఈ బిల్లు ఉపయోగపడాలి' అని పేర్కొన్నారు. సహకార లభ్యత, సమ్మిళిత భావన, పారదర్శకత కోసం ఈ బిల్లును సమర్థవంతంగా రూపొందించాలని సభను కోరారు. 'గ్రామీణులకూ ఉపకరించే సహకార బిల్లు కోసం వరంగల్ చూస్తోంది, తెలంగాణ ఎదురుచూస్తోంది' అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.



# డికాల్బ్ 9217 తో అధిక దిగుబడి

- **బాయర్ వారి ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన నాగుర్ల**

**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 మొక్కజొన్న కంకులతో అధిక దిగుబడి సాధించవచ్చని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో అధిక దిగుబడిని ఇచ్చే బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 కంకులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన క్షేత్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ మొక్కజొన్న పంట అధిక వర్షాలకు తట్టుకొని కింద పడకుండా ఉంటుందన్నారు. వరంగల్ రీజినల్ మేనేజర్ టి.అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఈ విత్తనాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఇతర మొక్కజొన్న కంపెనీల రకాలతో పోలిస్తే ఇది మేలైనదని అన్నారు. బాయిర్ కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ ఛాంపియన్ పి.నారాయణ రెడ్డి, వరంగల్ జిల్లా మేనేజర్లు సతీష్, శివేష్ లు మాట్లాడుతూ సన్నని బెండు, పొడవాటి కంకి కలిగి ఉండి, బెండు కొన వరకు గింజలు ఉండి, రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. అలాగే రెండు రకాల వేరు వ్యవస్థల గురించి వివరించారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు 200 మంది డీలర్లు, వివిధ గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డికాల్బ్ 9217 విత్తనం బాగుండడంతో డీలర్స్, రైతులు హర్షం వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల నుంచి ఈ ప్రదర్శన క్షేత్రాన్ని వీక్షించడానికి చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల నుంచి తండోపతండాలుగా రైతులు వచ్చి చూసి, సమాచారాన్ని తెలుసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ మేనేజర్ అశోక్ రెడ్డి, వరంగల్ సీసీఎం సతీష్, పరకాల సీసీఎం శివేష్, పలువురు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలి

- **కలెక్టర్ పి.ప్రావీణ్య**
- **పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో స్వయం ప్రతిపత్తి**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వడ్డేపెల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో బుధవారం 'ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్మెంట్ (ఎన్ సీఐఎంఎస్ఎస్ఈఈ–2025)'అనే అంశంపై రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సదస్సులో ప్రసంగిస్తూ ఆధునిక ప్రపంచంలో సుస్థిరాభివృద్ధి సాధించుటకు వివిధ రకాల శక్తి వనరులను సంరక్షించుకోవడానికి, పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలన్నారు. దాని కోసం మెటీరియల్ సైన్స్ దోహద పడుతుందన్నారు. నూతన ఆవిష్కరణలు సృజనాత్మక ఆలోచనావిదానాలతో సుస్తిరాభివృద్ధిలో భాగం కావాలని, వివిధ రకాల నైపుణ్యాలను వినియోగించుకొని లెర్న్ ఇట్ బై డూ ఇట్ అనే భౌతిక శాస్త్ర భావన ద్వారా అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నిట్ ఫిజిక్స్ ప్రొఫెసర్ డి.హరినాథ్, అర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.అరుణ, ఎన్ వైకే డిప్యూటీ డైరెక్టర్ సీహెచ్ అన్వేష్, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో కన్వీనర్ ఈ.కవిత, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.అరుణ, అధ్యాపకులు హెప్సిబా, ప్రవీణ్ కుమార్, పద్మ, సుజాత, మధు, సారంగపాణి, రత్నమాల, సునీత, శ్రీలత, ఉదయశ్రీ, ప్రశాంతి, లక్ష్మీకాంతం, యుగంధర్, రాజు, రమేశ్ కుమార్, రాజిరెడ్డి, రాజేశ్వరి, మమత, బాలరాజు, లకన్ సింగ్, సుభాషిణి, సుమలత, సమత, సురేష్, రాజ్ కుమార్, భారతి, కృష్ణ, భోధన బోధనేతర సిబ్బంది, ఇతర కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com